

'మీకసలు బుద్ధుల్లేవు' అని విరుచుకుపడింది అరుంధతి తనచుట్టూచేరి ప్రశ్నలతో వేధిస్తున్న మిత్రబృందం మీద. ఎందుకో ఆమెకంత చికాకు...

'నిలువవే వాలుకనులదానా — వయ్యారి హంస నడకదానా—నీనడకలో హొయలున్నదె చానా!—' దూరాన్నుంచి పాతరికార్డు చెవుల్లో రింగుమని పిస్తోంది. కాలేజి టైమయిందని హడావిడిగా నడుస్తున్న అరుంధతికి ఈ పాట బొత్తిగా నచ్చలేదు. వెనక్కు తిరిగి చూసింది!— అతనింకా తనని అనుసరిస్తూనే వున్నాడు. బుద్ధి లేకపోతేసరి. దీనికి తగ్గట్టుగా ఈ వెధవరికార్డొకటి. అరుంధతికి వళ్ళు మండిపోయింది. రెండుజడల్లో ఒకజడ విసురుగా కోపంగా ముందుకి దుమికింది. ఈ అలజడికి బెంకిపోయి జడలోని గులాబి బిక్క మొగం వేసింది. భయమేసి కింద పడిపోయింది.

నాలుగైదు రోజుల్నుంచి ఇదే వరస! అరుంధతి బయల్దేరినవేళకే ఈ కళ్ళజోడబ్బాయి బయల్దేరతాడు. క్లాసులో కన్నార్పకుండా ఆమెవైపే చూస్తాడు. మళ్ళీ ఆమె ఇంటికెళ్ళే వేళకి తనూ తయారవుతాడు. ఏవిటతని ఉద్దేశ్యం?

అరుంధతికి కోపం యీరోజు వచ్చిన్నకొద్దీ ఎక్కువైపోతోంది. సమయానికి యీ రికార్డొకటి. సంగీతంపై ఎంత మోజున్నా—ఆమెకిప్పుడు ఈ రికార్డు నచ్చలేదు. లోపల చచ్చేటంత సిగ్గుతోపాటు రోషంకూడా పుట్టుకొస్తోంది.

మళ్ళీ వెనక్కు తిరిగి చూసింది. అతను అలాగే వెంబడిస్తున్నాడు. ఏమీ తెలియనివాడిలా పుస్తకం చదువుతున్నట్టు నటిస్తున్నాడు. ఇదంతా నటన కాకపోతే ఎవరైనా నడుస్తూ చదువుతారా?

ఈ అబ్బాయికి తగిన బుద్ధి చెప్పాలి.— అరుంధతిమనసు ఆర్డరేసింది. అసలా అబ్బాయి విషయం నీకెందుకూ? అతనే వేషాలేస్తే నీకేమంది అదే మనసు. అవును మరి ఆ అబ్బాయివిషయం తనకెందుకూ? మరి అతనెందుకు తనని వెంబడిస్తే? క్షణ క్షణానికి ఆ అబ్బాయి ప్రవర్తనే గుర్తుకొస్తోంది.

అరుంధతి వేగం పెంచింది. కొంతదూరం వెళ్ళింతర్వాత వెనక్కు తిరిగి చూసింది. అతను కనుపించలేదు. గాలి పీల్చుకుంది. ఇంతలోనే ఏమయ్యాడు? ఏమవుతే తనకేం—అహా...ఇంతలోనె ఎలా మాయమయ్యాడూ అని— అంతే. సర్దిచెప్పుకుంది.

అర్జెంటుగా సైకిల్ బెల్లు వినిపించేసరికి ఉలిక్కిపడి తప్పుకుంది. కళ్ళజోడబ్బాయి ముందు కూర్చున్నాడు బుద్ధిమంతునిలా. అతని నేస్తం కాబోలు సైకిలు తొక్కుతున్నాడు సరిగ్గా తనపక్కనుంచే సైకిలు పోనిచ్చాడు కొంటెగా! అది చాలదన్నట్టు బెల్లు కూడా వాయిస్తున్నాడు. తనని దాటింతర్వాత పనిమాలా వెనక్కి తిరిగి వళ్ళికిలించి, కళ్ళు మిటకరించి చూశాడు కళ్ళజోడబ్బాయి నేస్తం. ఎదురుగా వచ్చే రిక్షానైనా చూడకుండా ఇంకా అదే పోజులో వున్నాడు. ఆవేశంగా రిక్షాకి గుద్దుకోకూడదూ పీడ విరగడైపోతుంది— అరుంధతి మనసారా కోరుకుంది. కాని—అంత చాతకానివాళ్ళా వాళ్ళు—కన్నుమూసి కన్ను తెరిచేంతలో రిక్షాని అవలీలగా తప్పించుకుపోయారు.

చదువుకుని బాగుపడదామనేకోవకి చెందని వాళ్ళకి ఇలా అమ్మాయిల్ని వెంబడించటం మినహా మరేమీ చాతగాదు. ఇంట్లోవాళ్ళు డబ్బు పంపుతారు. వీళ్ళేమో జులాసాకోసం . చదువుతారు. ఇలాంటి మనస్తత్వాలు మారిపోవాలి త్వరగా.

ఎక్కడా దొరకనట్టు—సరిగ్గా అరుంధతి ఇంటిదగ్గర్లోనే గది తీసుకున్నాడు కళ్ళజో



...ు. కాలేజికి రామా సోమా అరుంధతిని ...ంబడించేసింతర్వాత సాయంత్రం టిప్‌టాప్‌గా ...యార్లై ఆమె ఇంటిముందు ఖాళీ స్థలంలో ...టాయిస్తాడు. గాలికోసం డాబామీద సాయం ...హారం చేద్దామంటే కనిపుటంలా అల్లంత ...రారంలో అరుంధతికి అతను ప్రత్యక్షమౌతాడు. ...క్కోసారి ఆమెకి అతనిమీద చెప్పలేనంత, చంపే ...మన్నంత కోపం వస్తుంది. ఆడపిల్ల తనేం చెయ్య...దనేగా అతని కంత ధీమా!

అన్నయ్యకి అతనిగురించి చెప్పేద్దామను...ంది చాలాసార్లు. అసలే అన్నయ్య కనరత్తూ...కి చేసిన వస్తాడు. ఫలానావాడు నన్ను అల్లరి ...స్తున్నాడని చెప్పిందా—ఇంకేముంది—కళ్ళజో...బ్బాయి ఖాల్పదు క్లోజే! అంతవరకు ఎందుకులే ...ని వాయిదా వేస్తూవచ్చింది.

వెంబడిస్తే వెంబడించేడూ—మరీ అంత ...బ్లిగ్గా—అందరికీ అలుస్సైపోయేలా వెంబడిస్తే ...ల్లా! మొన్నమట్టుకి మొన్న విమల 'ఏమే! మీ ...మః కింకా రాలేదా' అని పదిమందిలో పట్టుకు ...డిగిందింది. అరుంధతికి కళ్ళనీళ్ళపర్యంతమయింది.

వీళ్ళ కసలు బుద్ధులుండవు కాబోలు. వాళ్ళకేం ...వరేమన్నా సరదాగానే తిరుగుతారు. తనలాటి ...డపిల్లల విషయం వాళ్ళ కనవసరం.

ఆలోచిస్తూ నడుస్తున్న అరుంధతికి ''థర్...డ్''కూడా వినిపించలేదు. క్లాసు గుమ్మంలో

అడుగుపెట్టేసరికి లెక్చరర్ మాంచి మూడ్‌లో పాఠం చెప్పుతూన్నారు.

అరుంధతి ఆయన అనుమతికోసం గుమ్మం దగ్గర బొమ్మలా నిలబడింది. చేతులు తిప్పు కుంటూ పాఠం చెపుతూన్న కుర్రమాష్టారు అరుంధతిని గమనించలేదు కాబోలు — క్లాసు పైకప్పు ఎగిరిపోయేలా పాఠం చెబుతున్నారు. అందునా కీట్సుగారి "ఇజబెల్లా"అంటే మాష్టారికి మరో ప్రాణం.

చివర్ని కూర్చున్న కళ్ళజోడబ్బాయి అరుంధతిని చూచాడు. చూస్తున్నాడని అరుంధతికళ్ళు చెప్పాయి. ఇంత లేటాన్నట్టు జాలిగా చూశాడు. ద్వారపాలకురాలిలా నిలబడ్డ అరుంధతికి అతనిమీద కోపమెంతైనా ముంచుకొచ్చింది. తన విషయం అతని కెందుకసలు. ఖర్మంకొద్దీ లెక్చరర్ పాఠంలో తలనిండుగా మునిగిపోయారు.

తిరిగి వెళ్ళిపోదామని వెనక్కు తిరగబోయింది. రాగయుక్తంగా పొయిట్రీ చదువుతున్న కుర్ర మాష్టారి చూపు(దయతలచి)గుమ్మందగ్గర అరుంధతిమీద నిలిచింది. రెండుక్షణాలు పాఠమాపి తీక్షణంగా చూచాడు పాఠానికి అంతరాయం కలిగి నందుకు—అదే అబ్బాయి అయితే ఏమనేవాడో తెలి యదుగాని—అరుంధతి ఆడపిల్లైపోవటంమూలంగా 'కమిన్' అన్నారు. అరుంధతి క్లాసులోకొచ్చి కూర్చుంది.

మాష్టారు ఆగిపోయిన పాఠాన్ని తిరిగి ప్రారంభించారు. మళ్ళీ సరైన 'మూడ్'లోకి రావటానికి ఎలా లేదన్నా పదినిమిషాలు పట్టింది. పాఠం సాగుతోంది అరుంధతి హృదయంలో అవమానాగ్ని రగులోంది పక్కన కూర్చున్న విమల మాటల్లోకి దింపింది.

'ఏమే!.....ఇంత లేటయిందే—'

'... ... ...'

'ఆలిస్యంగా లేచావా? సినిమా కెళ్ళావా? రాత్రి బాగా చదివావా?' వుండుండి ఒక్కో ప్రశ్న వేస్తోంది విమల

'అబ్బ! నన్నాట్టే విసిగించకు'

'కారణం లేందే—'

'ఏమీ లేదనటంలే—'

లెక్చరర్‌కి మళ్ళీ అంతరాయం కలిగింది. మాటాడుకొంటూన్న ఇద్దరమ్మాయిలవైపు కోపంగా చూశారు. అంతే—మాటలు బందయ్యాయి. కాని మామూలు 'మూడ్' మళ్ళీ తెచ్చుకోవాలంటే లెక్చరర్‌కి సాధ్యం కాలేదు. అందుచేత విసుక్కుంటూనే, చప్పచప్పగా పాఠం చెప్పుకుపోయారు. అవరుకాస్తా ఇట్టే అయిపోయింది.

—లేడీస్ వెయిటింగ్ రూంలో అంతా సమావేశమయ్యారు. అందరికీ అరుంధతి ఆరోజు కొత్తగానే కనిపిస్తోంది. ఏనాడూ లేటుగారాని అరుంధతి లేటుగా రావటమేమిటి—వచ్చిందిపో—సిగ్గైనా లేకుండా గుమ్మందగ్గర రాతిబొమ్మలా నిలబడటమేమిటి ? ఈ విషయాన్నే అందరూ తరచితరచీ అడిగారు. అందరిమీదా ఫైరయిపోతోంది అసలు నా విషయం మీ కెందుకంది.

"పోనీలే వెధనగొడవ ! లైబ్రరీకి వెడదాం

వస్తావా?" ప్రభావతి టాపిక్ మార్చి అడిగింది.

"నే రాను—"

"మా తల్లివికదూ! రా...." ప్రతిమాలింది.

"నే రానని చెప్పటల్లా" అరుంధతికి కోపం వచ్చింది.

"ఎందుకే నీ కింత అలుక. ఓ రామచిలుకా!" రాగం తీసింది కుసుమ.

"మీ కసలు బుద్ధుల్లేవు" అరుంధతి అరిచేసింది.

ఒకడు తప్పతాగి తెలివి లేకుండా దారికి అడ్డంగా పడివున్నాడు. అదను చూచుకొని దారినపోయే ఓ దొంగ, తాగుబోతు కాళ్ళకున్న కొత్త బూట్లను తాను వేసుకొని తన చిరిగిన పాత బూట్లను తాగుబోతు కాళ్ళకు తొడిగి చక్కాపోయాడు.

తర్వాత కాసేపటికి ఓ బండివాడు ఆ దారినవస్తూ, దారినుండి కాళ్ళను జరుపుకోమని కేకేశాడు. తాగుబోతు, తలెత్తి తన కాళ్ళవైపు ఓ మారు చూచుకొని యీ విధంగా జబాబిచ్చాడు.

"అబ్బాయి! ఆ కాళ్ళు నావి కావు. కాబట్టి నువ్వు నిరాటంకంగా బండితోలుకుపోవచ్చు."

ఎస్. ఎ. రషీద్ (మద్రాసు)

"అవును" ప్రభావతి అందుకుంది.

"ఎవర్ని గేలిచేద్దామాని ఎదురు చూస్తుంటారు!"

"నిజం—"

"ఏమిటి నిజం! మీ బొంద నిజం! ఒక మనిషి చికుతో చచ్చిపోతూంటే నవ్వుతూ కూర్చోటం మీకు సరదానా—" ఉడుకుబోతనంతో అంది అరుంధతి

"అసలేం జరిగిందే అరూ—" విమల అడిగింది.

"ఏదైనా మనకి జరిగితేనేగాని అనుభవానికి రావు"

"చంపక అసలువిషయం చెపుదూ"

".... ....

'నీదగ్గరున్న బుద్ధే ఇది. సస్పెన్స్‌లోపెట్టి చావగొడతావ్. త్వరగా చెప్పు ఏం జరిగిందో—"

"ఆ కళ్ళ జోడబ్బాయి—" అరుంధతి చెప్ప లేకపోయింది. అతను గుర్తుకొస్తేనేచాలు, అరికాలు మంట నెత్తికి పాకుతుంది.

"ఆఁ ..... అహ ...., ఏంచేశాడేమిటి?" అందరూ ఒక్కసారిగా అడిగారు.

"ఏదైనా చెయ్యటానికి నేనంత అలుసుగా వున్నానా?"

"మరేమయ్యిందే?" విమల రెట్టించి అడిగింది

"రోజూ చేసే పనే—వెంబడించటం"

"ఓసంతేగదా! — ఇంకేవిటో అనుకున్నాం. తిరగనీ!—ఎవడొద్దన్నాడూ ? జీతం బత్తెంలేని బాడీగార్డుగా వుంటానంటె మధ్య మన సొమ్మేంపోయిందిగనక" కుసుమ అన్న మాటలికి అరుంధతి కోపం మిన్నంటింది.

"నీకే. . .నువ్వెనైనా చెపుతావ్. అతనలా వెంబడిస్తూంటె నా కెంత సిగ్గుగావుందో తెలుసా ?"

"నన్నడిగితే నీయంత అదృష్టవంతులు మరెవ్వరూలేరు. మేమూ వున్నాం దండక్కి. ఒహళ్ళు మమ్మల్ని ఇంటివరకూ సాగనంపటానికి రారాయె. మా ఖర్మంకాపోతే మాకంత అదృష్టం గూడానా ? హయ్యోరామ — పాపమతను, హాయిగా ఎంచక్కా నిన్ను ఇంటివరకూ వచ్చి దిగబెడుతూంటె యింకా దిగులెందుకే అరూ" ప్రభావతి వున్నమాట అనేసింది.

"చాల్లే ఊరుకో" అరుంధతి కళ్ళు రెండూ ఎర్రపడ్డాయి.

"అయితే యిప్పుడేం చేద్దామంటావే" విమల అడిగింది.

"బుద్ధిచెప్పాలి. తగిన శాస్తి జరగాలి" అరుంధతి అగ్గిబరాటైపోయింది.

"అయితే మనం రెడీ" కుసుమ అందుకుంది.

"అంత తేలిక్కాదు. నిదానంగా చంపాలి" విమల సలహా యిచ్చింది.

"ఇవ్వాళే నాంది జరగాలి" అరుంధతి ఆర్డరేసింది.

అంతా ఏకగ్రీవంగా ఒప్పేసుకున్నారు. ఇప్పుడు అరుంధతి మనసు ఆనందంతో నిండిపోయింది. అందరూ లైబ్రరీకి బయల్దేరారు.

లైబ్రరీలో అడుగు పెట్టారో లేదో—ఒక మూలగా వంటరిగా ఏదో పుస్తకం చదువుకుంటూన్న కళ్ళజోడబ్బాయి కనుపించాడు. ఎవ రెవరు ఎలా మాటాడాలో నిర్ణయించుకుని కార్యారంభానికి పూనుకున్నారు చేతుల్లో పుస్తకాలుంచుకుని.

"ఏమె అరూ—మీ బాడీగార్డుకి జీతమెంత?" కుసుమ తనపోర్షను ప్రారంభించింది.

"వేరే జీతమెందుకే—అందమైన అమ్మాయిని వెంబడించటమే మహాభాగ్యమనుకుంటూంటే "

(44-వ పేజీ చూడండి)

అరుంధతి కోపం

(34-వ పేజీ తరువాయి)

[illegible] అంతా నవ్వారు.

అయినా కళ్ళజోడబ్బాయి చలించలేదు కనీసం తలైనా తిప్పకుండా పుస్తకపఠనంలో నిమగ్నుడై పోయాడు. ఈ తరహా అరుంధతికి బొత్తిగా నచ్చలేదు.

"చూస్తూన్నా ఎప్పటికప్పుడు పోనీలేమన్నట్టు వూరుకుంటూన్నా. ఇంకా లాభంలేదు. తగిన బుద్ధి చెపితేనేగాని నా మనసూరుకోదు మనిషి జన్మమెత్తాం తర్వాత అమ్మాయి వెనకపడటానికి సిగ్గం డక్కర్లే" అరుంధతి ఈ ఘాటు మాటలు సైతం అతన్ని కించిత్తుకూడా చలింపచేయ లేదు. అమ్మాయిలందరికీ ఓడిపోతున్నామేమో నన్న బెంగట్టుకుంది. అనుకున్నట్లు జరగకపోయే సరికి అరుంధతికి ఏడుపొచ్చినంతపనయింది. "పైకి ఏం తెలియనట్టు నటన. పుత్త మేడి పండు" ఛీత్కరించుకున్నా వృధా కంఠశోషగా వుండిపోయిందిగాని లాభం శూన్యం ఛి ఛి... ఏం మనిషి?

సరిగ్గా అదేసమయంలో కళ్ళజోడబ్బాయి నేస్తం రావటం చూచిన అరుంధతి, కళ్ళతో తన బృందానికి సైగచేసింది. అందరూ అరుంధతిని అనుసరించి కొంచెం దూరంలో పుస్తకాలు చదువుతూ నుంచున్నారు.

ఆ అబ్బాయి అందర్నీ చూచుకుంటూ తిన్నగా వచ్చి కళ్ళజోడబ్బాయిపక్కన కూర్చున్నాడు. రెండు నిమిషాలు చుట్టూ పరికించి మొదలెట్టాడు.

"గోడపక్కన నిలబడి మేఘఘర్జనలు విన్నాను మిత్రమా! కనీసం చలించనైనా లేదంటే నిన్ను అభినందించక తప్పదు"

కళ్ళజోడబ్బాయికి ఈ వరస అర్థం కాలేదు.

"ఇంత అమాయకుడివి కాబట్టే అందరూ ఇష్టం వొచ్చినట్టు ఆడించేస్తున్నారు" ఈ మాట వనితాబృందానికి వినపడేలా అన్నాడు.

"ఏవిటోయ్ నువ్వనేది" ప్రశ్నించాడు కళ్ళజోడబ్బాయి.

"ఇంతసేపట్నుంచి మేఘఘర్జనలు వినపళ్ళేదా? వినపడినా లక్ష్యంచెయ్యలేదా?"

"నాకేం అర్థంకావటల్లా!"

"అర్థంకాకపోతేనే మంచిది మనసు కులాసాగా వుంటుంది" చివర్ని ముసి ముసిగా నవ్వాడు.

"చెప్పేదేదో డొంక తిరుగుడుమాని సూటి చెప్పు"

"ఇక్కడ కుదర్దు. అలా కాంటీన్‌కి వెడదాం పద"

ఇద్దరూ కాంటీన్‌వైపు నడిచారు అమ్మాయి లందరికీ అతని నేస్తమ్మీద బోల్డంత కోపం వచ్చింది వాడెవడో గడుగ్గాయిలా వున్నాడు. ఒకవిధాన అతను రావటమే మంచి దౌతుంది. కళ్ళజోడబ్బాయిని తమెలా అవమానించారో తూ.చ. తప్పకుండా అంతా చెప్పేస్తాడు. అప్పటికైనా తెలుసుకుంటాడు అసలు విషయం.

ఆరోజు కార్యక్రమం అలా ముగిసింది. ఇలా రోజూ విలుచూచుకుని నాలుగైదుమాట లంటిస్తూంటె చాలు. కనీసం అరుంధతి ముఖాన్నైనా చూడనోచుకోడు. ఇదె తగిన మందు. వాడకమ్మీద గాని రాణింపుకు రాదు.

—ఇప్పటికి నాల్రోజుల్నుంచి కళ్ళజోడబ్బాయి ఛాయామాత్రంగానైనా కనిపించటం లేదు క్లాసులోమాత్రం తలొంచుకుని బుద్ధిమంతుడిలా కూర్చుంటున్నాడు అరుంధతి ఆనందం వర్ణనాతీతం.

ఆరోజు అరుంధతి తనబృందంతో సినిమా కెళ్ళింది. న్యూస్ రీలు జరుగుతూండగా ఆమె పక్క సీట్లో ఎవరో కూర్చున్నారు ఆచివర్నున్న విమల అతనెవరో ఇట్టే పసిగట్టేసి ఆ వార్త ఈ చివర్నున్న అరుంధతికి అందజేసింది.

అతను కళ్ళజోడబ్బాయి!

అరుంధతి సినిమా చూట్టం మానుకుంది వంటినిండా తేళ్ళు, జర్రులూ, పాములూ, పందికొక్కులూ, ఎలకలూ, చీమలూ యావత్తు జంతుసంతానం పాకుతున్నట్టు ఫీలయింది.

అంతా సవ్యంగా నడుస్తుందనుకుంటె ఈ పీడ తిరిగి మొదలెట్టిందేవిటి? ఈ అబ్బాయికి సిగ్గసల్లేదా? ఎంత చెప్పినా పద్ధతి మార్చుకో పోతె ఎల్లా? ఏం చెయ్యాలి. అంత హాల్లో పబ్లిగ్గా గట్టిగా ఏడవాలనిపించింది అరుంధతికి—తను ఆడపిల్ల కాబట్టేగా అతనికింత అలుసు?

వీల్లేదు. ఇక ఈ విషయం అన్నయ్యకి చెప్పవలసిందే ఏదైనాసరే— ఇంక ఉపేక్షించి కూర్చుంటే లాభంలేదు.

ఇంటర్వెల్లవటంగూడా గమనించలేదు అరుంధతి. కాని ఆమె పక్కన కూర్చున్న కళ్ళజోడబ్బాయి ఆమెను చూడంగానే ఖంగారుపడి తుళ్ళిపడ్డాడు. ఏదో తప్పిదంచేసినట్టు భయపడ్డాడు. చటాలున సీటునుంచి లేచాడు. "సారీ— అనుకోకుండా ఇక్కడ కూర్చోటమయింది. పొరపాటైతే క్షమించండి" అని నెమ్మదిగా గొణిగేసి గేటునుంచి బయటకెళ్ళిపోయాడు.

అరుంధతి ఇంత గాలిపీల్చుకుంది. జయించినట్టు తనబృందంవంక గర్వంగా చూచింది. అందరూ కళ్ళతో అభినందించారు. మళ్ళీ సినిమా మొదలెట్టినా ఆ అబ్బాయి జాడలేదు ఒకవేళ ఇంటికెళ్ళిపోయాడేమో.

అరుంధతి మనసు చివుక్కుమనటం ఇదే మొదటిసారి. అతని స్వేచ్ఛకి తను ప్రతిబంధకమా? తనగురించి సినిమాకూడా మానుకున్నాడు. అలా జరగాల్సిందే. అసలతని గురించి జాలి తలవటంగాని కనీసం ఆలోచించటంగాని కూడదు.

అరుంధతి ఆరోజు సినిమా బాగా చూళ్ళేకపోయింది!

ఏది ఎలాగైనా మందుమాత్రం బాగా పని

విజయసింహుడు

"స్వయంప్రభా! నాకు నిన్ను పెళ్ళాడాలని ఉంది. నీకిష్టమైతే నిన్నిప్పుడే పెళ్ళాడుతాను"అన్నాడు విజయసింహుడు. అందులకు సిగ్గుపడింది స్వయంప్రభ. పెళ్ళికి ఒప్పుకొన్నది. వెంటనే విజయసింహుడు స్వయంప్రభను గాంధర్వ వివాహం చేసుకున్నాడు.

తర్వాత ఆ వధూవరు లిద్దరూ అక్కడ్నుంచి స్వర్ణపురికి బయలుదేరారు. అలా బయలుదేరి చివరికి స్వర్ణపురి చేరుకున్నారు.

తనకుమారుడు మాయమయిన దగ్గరనుంచి దుఃఖసాగరంలో అల్లాడుతున్న స్వర్ణలతా అమరసింహులు - కుమారుణ్ని చూడగానే ఆనందపరవశులై కౌగలించుకున్నారు. అప్పుడు విజయసింహుడు తను మాయమైనది మొదలు జరిగిన కథను వాళ్ళకుచెప్పి, స్వయంప్రభను గూర్చి చెప్పాడు — తలిదండ్రులు మరీ ఆనందపడ్డారు.

ఒక శుభ ముహూర్తమున మళ్ళీ వాళ్ళకు పెళ్ళి జరిపించారు. ఆ పెళ్ళి సంగతి విన్న స్వర్ణసేనుడు స్వర్ణపురికి ఏతెంచి తనకుమార్తెను కౌగలించుకొని, తనను మన్నించమన్నాడు తరువాత అల్లుని కౌగలించుకొని, — కట్నకానుకలను సమర్పించాడు.

తర్వాత అమరసింహుడు తన కుమారుడైన విజయసింహునికి పట్టాభిషేకముచేసి — విశ్రాంతి తీసుకొన్నాడు.

విజయసింహుడు జగత్కీర్తితోనూ — స్వయంప్రభతోనూ చాలాకాలం సుఖంగా పాలించాడు. ★

చేసింది. ఇందుకు సహాయపడిన మిత్రురాండ్రనందర్నీ అభినందించింది అరుంధతి. వాళ్ళు చేసిన ఈ సహాయం జన్మలో మరచిపోనని హామీ గూడా ఇచ్చింది.

కళ్ళజోడు అబ్బాయి మళ్ళీ ఆనాటినుంచి (అనుకునిగాని—అనుకోకుండాగాని) వెంబడించటంలేదుగాని, అతని నేస్తం మాత్రం సూటిపోటి మాటలు అప్పుడప్పుడు ఉపయోగిస్తున్నాడు. ఒక సమస్య తీరిపోయిందంటే యిదొక రగడ ప్రారంభమయినందుకు అంతా లోలోన విచారించేరు.

ఒకనాటి సాయంకాలం!— అరుంధతి డాబామీద ఎక్కి చదువుకుంటూంది. హఠాత్తుగా కళ్ళజోడబ్బాయి కనుపించేసరికి ఆశ్చర్యపోయింది. అతను డాబాముందు ఖాళీ స్థలంలో కూర్చోబోతూ, అరుంధతిని చూచి ఆ కార్యాన్ని ఆపుకొన్నాడు. అర్జంటుగా లేచి బజారువైపు నడక సాగించాడు.

అరుంధతి నవ్వుకుంది. అంతలోనే విచారించింది, పాపం! అక్కడ చల్లగాలికోసం కూచోటం అతనికి అలవాటు. ఆ అలవాటుని సైతం అరుంధతికోసం వదులుకొన్నాడు. చూడగా చూడగా కళ్ళజోడబ్బాయి బొత్తిగా అమాయకుడల్లే వున్నాడు. ఇలా అతన్ని బాధపెట్టడం తనకి భావ్యం కాదేమో. అంతలోనే అతనిమీద జాలి కలిగింది అరుంధతికి.

రోజులు గడిచేకొద్దీ అరుంధతికి ఏదో వెలితి అనిపించింది. ఇదివరకు రోజూ అతను ఆమెవెంట వనిమాలా తిరిగేవాడు. అది అతనికి హాబీలా వుండేది. ఒకవిధంగా అరుంధతిక్కూడా ఈ తంతు అలవాటైపోయింది. అల్లాంటిది ఆ వాడుక తగ్గేకొద్దీ ఆమె మనసు వెలితితో భర్తీ అయిపోయింది

రెండు మూడుసార్లు విమలావాళ్ళు అడిగారు 'ఏమే! మీ బాడీగార్డు కులాసాయేనా' అని. 'మనం చేసింది తప్పేమో' నని అనేసింది అరుంధతి. దాంతో తన బృందమంతా ముక్కులమీద వ్రేళ్ళు వేసుకున్నారు. ఔరా అని బోల్డంత ఆశ్చర్యం పడ్డారు. కొంపతీసి ప్రేమించేసేవా ఏమిటి గొడవని అడిగారు. ఆ విషయం అరుంధతికి తెలిస్తేగదూ చెప్పటానికి.

—బోటనీ విద్యార్థినీవిద్యార్థులంతా లెక్చరర్లతో సముద్ర విహారం వెళ్ళారు. మొక్కలూ గట్రా సేకరించిన తదుపరి తిరుగుముఖం పట్టారు. దార్లో కులాసాగా కబుర్లాడుకుంటూ వస్తున్నారు. అరుంధతి కళ్ళు కళ్ళజోడబ్బాయి కోసం వెతికాయి. ఆ గుంపులో ఎక్కడున్నాడోగాని కనుపించనేలేదు అందరూ వచ్చి బస్సు ఎక్కారు.

బస్సు కదిలింది. కదిలిన వెంటనే విద్యార్థులంతా కేకలు పెట్టారు. బస్సాపండని ఎలుగెత్తి కేకపెట్టారు. కారణమిది : బస్సు కదులుతూండగా కళ్ళజోడబ్బాయి బస్సెక్కపోయి కాలుజారి కింద పడిపోయాడుట.

కారు ఆగిపోయింది. స్టూడెంట్సుంతా ఆందోళనతో అతని చుట్టూ చేరారు.

కుసుమవాళ్ళ మొహాల్లో దరహాసం మెరిసింది. తగినశాస్తి జరిగిందని ఓ విడిసిపడిపోతూన్నారు. అరుంధతిమనసు చివుక్కుమంది. ఓ పక్క తమ సహపాఠికి ప్రమాదమైన దెబ్బలు తగిలి బాధపడుతూంటె వీళ్ళకు నవ్వుగా వుంటుందా? వీళ్ళూ మనుష్యులేనా?—వాళ్ళందరిమీద తన అసహ్యాన్ని బహిరంగంగా ప్రకటించి కళ్ళజోడబ్బాయిని చూట్టానికి వెళ్ళింది. తన బృందమంతా గుటకలు మింగారు.

అతని రెండు కాళ్ళకీ బాగా దెబ్బలు తగిలాయి. మోచేతులూ, ముఖమూ గీరుకుపోయింది. కళ్ళజోడు కిందపడి పగిలిపోయింది. చావు వెంట్రుకవాసిలో తప్పిపోయింది అతని అదృష్టం బావుండి. అతన్ని చూచిన అరుంధతి కళ్ళు నీళ్ళతో నిండాయి. ఎవరూ చూడకుండా తుడుచుకొంది

లెక్చరర్లు అతనికి ప్రాథమిక చికిత్స చేశారు. కొద్దిగా తెప్పరిల్లాడు. సోడా తాగించారు. కాస్త ఆగిన తర్వాత కాఫీ ఇచ్చారు ఒక అరగంట అతను రెస్టు తీసుకున్నతర్వాత తిరిగి బయల్దేరారు.

ఆ తర్వాత రోజు అతను కాలేజికి రాలేదు. బాగా

ప్లే బేక్:-అదిగో ద్వారక
ఏక్టరు:-అదిగో ద్వారక
ప్లే బేక్ .-ఆలమందలవిగో
ఏక్టరు:- ఆలమందలవిగో
ప్లే బేక్: అల్లదే కోట
ఏక్టరు:- అల్లదే కోట
ప్లే బేక్:- ఎంతని చెప్పేదిరా వెధవ?
ఏక్టరు :- ఎంతని చెప్పేదిరా వెధవా......

యస్. సాంబమూర్తి (సబ్బివరం)

దెబ్బలు తగలటంమూలంగా జ్వరం వచ్చిందని తెలిసింది

ఒకరోజు సాయంత్రం కాలేజి అయింతర్వాత అరుంధతి కళ్ళజోడబ్బాయి రూమ్మీదుగా వెళ్ళింది. రూంలో అతని మూలుగు స్పష్టంగా వినిపించింది. ఆమె మనసు ద్రవించింది. సమయానికి ఆ యింటి వాళ్ళు కూడా ఊళ్ళో లేకపోటం అతని దురదృష్టమే మరి.

అతని మూలుగు ఇంకాస్త ఎక్కువయ్యింది. అరుంధతికాళ్ళాడలేదు. రూంలోకివెళ్ళి అతన్నొకసారి చూచిరావాలనుకుంది అలా వెడుతూండగా ఎవరైనా చూస్తే ఏమనుకుంటారు? ఏడిచారు! ఏమనుకుంటే తనకే. చదువుకున్నవాళ్ళు ఇలా సాటివ్యక్తి బాధపడుతూంటే చూస్తూ ఊరుకోటం సభ్యతా? స్థిర నిశ్చయంతో రూంలోకి అడుగుపెట్టింది అరుంధతి.

మంచంపైన అతుక్కుపోయినట్టు కనుపించాడతను. తల అటువైపుపెట్టి బాధగా మూలుగుతున్నాడు. మంచంపక్క టీపాయ్‌మీద మందుసీసాలున్నాయి. గదంతా చిందర వందరగావుంది. అరుంధతి గుమ్మం దగ్గరే నిలబడింది. అతని స్థితికి వగచింది లోలోన.

“లోపలకు రావచ్చునాండి” అరుంధతి అడిగింది.

“ఎవరూ—” అతను తల గుమ్మంవైపు తిప్పాడు. “మీరా” అరుంధతినిచూచి ఆశ్చర్యపోయి లేవబోయాడు.

“ఫర్వాలేదు. లేవకండి” అంటూ ఆమె లోపలికొచ్చింది.

అతను మరీ ఆశ్చర్యపోయాడు.

“ఎలాగుందండీ!” పరామర్శించింది.

అతనేం జవాబివ్వాలో తోచలేదు. కుర్చీ చూపించి కూర్చోండని చెప్పాడు. ఆమె కుర్చీని మంచం దగ్గరకు లాక్కుని కూర్చొంది.

“డాక్టరు మందులిస్తున్నారా?”

“ఇస్తున్నారండీ!—చిన్నప్పట్నుంచీ నాదో తరహా! ఏ చిన్న జ్వరాన్నిగూడా దాచుకోలేను. అందికే నేనిలా వున్నాను” అతను నిజం చెప్పాడనుకుంది అరుంధతి.

“మీరిలా వచ్చారంటే—” ఆగిపోయాడు కళ్ళజోడు (ఇప్పుడులేని) అబ్బాయి.

“మిమ్మల్ని చూడాలనుకున్నాను. మంచి దెబ్బలే తగిలాయి”

“ఇందాకే చెప్పాను ఏకొద్ది దెబ్బలు కూడా ఓర్చలేనని. అంతేనండి. అసలు తగిలినవి చిన్న దెబ్బలే—”

“పరీక్ష ముందురోజుల్లో మీకిలా జరగడం”

“నా దురదృష్టం. ఏం చెయ్యను చెప్పండి. ప్రతివిషయంలో నాకిలా జరుగుతూనే వుంటున్నాయి.”

అరుంధతిముఖంలో మార్పు స్పష్టంగా కనుపించింది.

“క్షమించండి. స్వంతవిషయాలు” ఎక్కువగా మాటాడుతున్నా గామాలు. 'అతను సంజాయిషి చెప్పుకున్నాడు.

“క్షమించాల్సింది నన్ను. అనవసరంగా మీ మనస్సును క్షోభపెట్టాను.” అప్రస్తుతాన్ని అవసరమనుకుని చెప్పింది. అరుంధతి. ఆ గీత్యా తన అబలత్వాన్ని నిరూపించుకుంది.

“నాకేం బాధలేదండి. అపార్థం చేసుకున్నంత మాత్రాన మనుష్యులైన మనం కృంగిపోడం కూడదు. రామం అన్నీ చెప్పాడు. మీరు నన్ను బాడీగార్డుగా అర్థంచేసుకుంటారని నే నింతకు ముందు అనుకోలా— అసలు మిమ్మల్ని వెంబడించాలని నాకసలు లేనేలేదు కాకతాళీయంగా కలుసుకోడం మీకలా అనిపించటంలోకూడా మీ పొరపాటులేదు. ఎప్పటికప్పుడు విషయాన్ని మీకు చెపుదామనుకుంటూనాను. చెప్పింతర్వాత మీరు మళ్ళీ ఏమనుకుంటారోనని నా భయం అందుచేతనే చెప్పలేకపోయాను.” తన అవస్థ సంక్షిప్తంగా చెప్పుకున్నాడు.

“చాలా మంచి అబ్బాయి'—అరుంధతిమనసు మెచ్చుకుంది అనవసరంగా అతన్ని అవమానించటం తనదే పొరపాటు. పరిపరివిధాల ఆలోచిస్తూన్న అరుంధతికి అతని మాట వినిపించింది.

“నామీద దయతలచి ఇలా వచ్చినందుకు కాఫీనైనా యిచ్చుకోలేని దౌర్భాగ్యుణ్ణి.”

క్యాలెండర్లు

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలండర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలండరు బొమ్మలను క్యాలెండరు మ్యాను ఫ్యాక్చర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.

మంచి కమీషనుపై పని చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి.

AJANTA ART CALENDER Mfg.Co.
P. B 255, MADRAS—1.





82, సైనప్ప నాయక వీధి, మద్రాసు-1.

అరుంధతి కోపం

"ఆ పర్వాలేదండి మీకెలావుందో చూచిపోదామని వచ్చాను అంతే" ఆమె ఇంకా ఏదో చెప్ప పోయేంతలో అతను మూలిగాడు ఏమిటని అడిగింది.

"గాయం పోటు పుడ్తూందండి. మరేంలేదు"

"పాపం" అరుంధతి అనుకుంది.

వీధిలో సైకిలు చప్పుడయింది. ఎవరాని చూచేంతలో రామం వస్తున్నాడు ఎల్లావుందిరాంటూ. రూంలో అరుంధతిని చూచి తనకళ్ళని తనే నమ్ముకోటానికి భయపడి, చివరికి నమ్ముకోక తప్పక ఏమిటి సంగతన్నట్టు ఇద్దరివైపు చూశాడు పరీక్షగా.

కళ్ళజోడబ్బాయి ఆమె రావటానికి కారణం చెప్పాడు రామంమనను ఇప్పుడు అయోమయంలో ఆడుకుంది. మొదట్నుంచీ ద్వేషించిన అరుంధతి—స్వయంగా క్షేమసమాచారాలు కనుక్కోటానికి వచ్చిందంటే అతని ఆశ్చర్యం యింతా అంతా కాదు. కళ్ళజోడబ్బాయి రొట్టె విరిగి నేతిలో పడిందన్నమాటె

కాసేపు ఏవో క్లాసు విషయాలు మాటాడేసి అరుంధతి ఇంటికెళ్ళిపోయింది. భోజనంచేసి పడుంవాల్చి పుస్తకం తెరిచింది చదువుకుందికి. కాని మనసునిండా కళ్ళజోడబ్బాయిమీద నిలిచి పోయింది.

పాపం!—మానసికంగా తను చేసిన గాయంకాకుండా ఈ గాయంకూడా తగలాలా? ఎంత బాధ పడుతున్నాడో!

అతని రూంకెళ్ళిరావటం రామం చూశాడు. చూచి నోరు మూసుక్కూర్చుంటాడని ఆమెకు నమ్మకంలేదు. కాలేజిఅంతా చాటింపు వేస్తాడు అందరూ తనని గుచ్చిగుచ్చి అడుగుతారాయె!

తను చేసింది తప్పేమికాదు. అడిగితే సరైన సమాధానం చెప్పగల సామర్థ్యం తనకుంది. అలాంటప్పుడు జంకాల్సిన పనేముంది? మగత నిదురలో ఆరాత్రి గడిపేసింది.

—అనుకున్నట్టుగానే తెల్లారి విమలావాళ్ళు అడిగారు.

"ఏమే—అతని రూం కెళ్ళావుటగా."

"వెళ్ళాను"

"అతని క్షేమసమాచారాలు స్వయంగా అడిగావుట" బుగ్గమీద పెన్నుని వయ్యారంగా నాట్యం చేయిస్తూ అడిగింది కుసుమ.

"అడిగాను"

"క్లాసు విషయాలు కదిపావుట" ప్రభావతికి కోపం వచ్చింది.

"కదిపాను—"

"బుద్ధిలేకపోయాక్. ఇంతా చేసింది నీ యీ నిర్వాహకంకోసమేనా. అంతమాత్రానికి మధ్య మమ్మల్నెందుకు ఇరికించావ్. మా పరువుతీసేంగాను. ఈ నాటకం ముందునుంచీ నువ్వొక్కర్తివే ఆడగూడదూ" విమల విసుక్కుంది.

"అతనిక్షేమం కావాల్సిందానివి — మొదట్నుంచీ అతని అభిమానురాలుగా వుండకపోయావ్ మా కింత విచారం వుండేదికాదు" ప్రభావతి కూడా విసుక్కుంది.

"మొదట దూషించటమెందుకూ—తర్వాత ప్రేమించట మెందుకూ?" కుసుమ చిటపటలాడింది.

"ఏంమనుషులే మీరు? సాటివిద్యార్థికి గాయాలుతగిలి తోడెవ్వరూలేక బాధ పడుతూంటే, ఇంటిదగ్గరదాన్నయ్ ఎలా వుందని పరామర్శిస్తే తప్పా?" అరుంధతి ప్రశ్న వేసింది

"రోజూ నన్ను వెంబడించి నా ప్రాణం తీసేస్తున్నాడు కాస్త సహాయంచేసి కాపాడండర్రోనని మొరపెట్టి మా కాళ్ళుపట్టుకోటం తప్పుకాదా" ప్రభావతి ఇంత ఎత్తున లేచింది.

"మీరేమైనా అనండి. నే చేసే ప్రతి పనిపట్ల నాకు సంపూర్ణమైన విశ్వాసముంది. వుంటుంది." ఆ మాట అనేసి విసురుగా వెళ్ళిపోయింది అరుంధతి. మిత్రురాండ్రంతా గుడ్లప్పగించి బొమ్మల్లా హంపీకన్యల్లా నిలబడిపోయారు.

"నాకు మొదట్నుంచీ అనుమానంగానేవుంది—ఇది అతన్ని ప్రేమించేసిందేమోనని" అరుంధతి వెళ్ళింతర్వాత కుసుమ అంది.

"ప్రేమ లక్షణం కూడా ఇంతే. గట్టిగా నగాయిమగాడ్ని దూషించినా, ప్రేమతో పూజించినా—పర్యవసానం అతన్ని తనవాడిగా చేసుకోటమే" ప్రభావతి పాలోచనా పూర్వకంగా అంది.

"ఏదైతే మనకెంగాని — ఇకముందు ఇది ఎంత అరిచి గీపెట్టినా మనం సాయం చెయ్యరాదు" కమిటీలో తీర్మానంచేసింది విమల.

—అక్కడ రూంలో అరుంధతి అభిమానాన్ని సేవలరూపంగా అందుకుంటున్నాడు ఆనందు. (కళ్ళజోడబ్బాయి పేరు ఆనందమని అరుంధతి అతన్నే అడిగి తెలుసుకుంది) స్వయంగా అతని కాలికి, మోచేతికి బేండేజీలు కట్టింది. మంచందగ్గరగా కుర్చీలాక్కుని కూర్చుంది.

"మీకు చాలా ఋణపడివున్నాను. ఇంతవరకూ అమ్మా నాన్నా లేని లోటు అన్నా వదినలు తీర్చారు. ఇప్పుడు మీరు...." అనేమాట ఆపేసి కృతజ్ఞతా సూచకంగా (తర్వాత పదాన్ని నువ్వు పూరించు మనేభావంతో) ఆమెవైపు చూశాడు ఆనందు.

"మొత్తానికి తెలివిగలవారే" అతని తెలివి ఇప్పుడిప్పుడే అరుంధతికి బోధపడుతూంది కాబోలు ముసిముసిగా నవ్వుకుంది.

"థాంక్సు" తనభావన అర్థంచేసుకుందని ఆనందించాడు ఆనందు.

"వాళ్ళే పూరుకోండి" గోముగా అంది అరుంధతి

"నే నన్నదాంట్లో తప్పేమన్నావుందా?"

"తప్పో ఒప్పో—మీకు నేను చెప్పగలదాన్నా!"

"మీకు నేనంటె ఇంత అభిమానమెందుకూ" సూటిగా అడిగాడు.

"ఏమో!....." కళ్ళు దించింది సిగ్గుగా,

"నిజం. ఎందుకో తెలియకుండానే ఒకర్నొకరం ప్రేమించుకుంటాం. ఆత్మీయుల్ని చేసుకుంటాం. బలే చిత్రంగాలేదూ. అల్లాగే ద్వేషాలు కూడా. మొదట్లో అకారణంగా మీరు నన్నెంతగా చీదరించుకున్నారో జ్ఞాపకం తెచ్చుకోండి"

"ఇప్పుడవన్నీ ఎందుకు చెప్పండి" గతం ఆమెకి విషం.

"ఎందుకనో మీతో అనాటివిషయాలే ముచ్చటించాలనిపిస్తుంది. ఆ రోజు శ్రీ బరిలో నా గురించి మీరేమనుకున్నారో—అన్నీ రామం చెప్పాడు. నిజానికొస్తే వాడు చెప్పేంతవరకూ నేను మిమ్మల్ని పరోక్షంగా బాధ పెడ్తున్నానని తెలియదు అరూ—" కాస్త చనువుగూడా తీసుకున్నాడు.

"ఏమిటావాళ్ళేమన్నారో తెలుసునాండీ!"

"ఏమన్నారేవిటి" ఆత్రంగా అడిగాడు.

"మిమ్మల్నిట నేను...." సిగ్గు ముఖాన్ని కప్పేసి దాచేసింది.

"ప్రేమిస్తున్నారు. తప్పేముంది?" ఆనందు కూడా గడుగ్గాయే. లేకపోతే తను చెప్పలేని మాటని అంతకుండబద్దలుకొట్టినట్టు చెప్ప గలుగుతాడా! ఎంత చదువుకున్న అమ్మాయైనా సిగ్గుకి దాసురాలే మరి.

'నేనన్నదాంట్లో తప్పుందేమో—మీ అంతరాత్మని అడిగి చూడండి' ఆవిడ్ని మళ్ళీ మాటల్లోకి దించాలని ఆనందు ఉద్దేశ్యం.

లేదన్నట్టు తలూపింది.

"నే గ్రహించిందిది : మీరు నా గురించి పని గట్టుకుని వస్తున్నారు. నన్ను పరామర్శించి వెడుతున్నారు. ఎవరేమనుకున్నా పర్వాలేదని మీ మనసుకి చెప్పుకున్నారు. మీకు కావాల్సింది నా ఆరోగ్యం. కదూ—"

అవునన్నట్టు తలూపింది.

"అదే ప్రేమకున్న ప్రథమ లక్షణం. దాన్నే అంతా—"

"అబ్బ వూరుకోండి బాబూ....ఇలా అంటె నే వెళ్ళిపోతాను" ఆమె లేచింది చిరుకోపంతో.

బయట రిక్షా ఆగిన చప్పుడయింది. ఎవరాని అటు చూచింది. ఆమె గుండె ఆగిపోయినంత పని జరిగింది! అన్నయ్య మరొక వ్యక్తితో రిక్షా దిగాడు. తన విషయం అన్నయ్యకు తెలిసిందా? ఆనందును ఏం చేస్తాడోగదా! ఆమె వణికిపోయింది.

"ఏవటండీ—వచ్చిందెవరు?"

"అన్నయ్య.....మంచివాడుకాదు. జాగ్రత్త. నన్నేంచేసినా ఫర్వాలేదు. మిమ్మల్ని ....మిమ్మల్ని"

"ఛ...వూరుకోండి. అనవసరంగా భయపడ్తారే—"

ఆ ఇద్దరు ఆగంతకులూ ఆనందు రూం ముందు ప్రత్యక్షమయ్యారు.

"ఇదేరా అతని రూము" అరుంధతి అన్నయ్య అన్నాడు. అరుంధతిని అక్కడ చూచి ఆశ్చర్యపోయాడు. ఆమెముఖంలో భయం స్పష్టంగా కనిపిస్తోంది.

"ఏ—ఇక్కడున్నావ్" ఆమెను అడిగాడు.

"మరె....మరె....అన్నయ్యా! వీరు ఆనందుగారని మా క్లాసుమేటు......పాపం.....బాగా కారు తగిలాయి.... దెబ్బలు మించి కిందపడ్డారు....."

ఆమె మాటల్లోని తడబాటు విని వచ్చిన ఇద్దరూ ఫక్కున నవ్వారు. అరుంధతి మరీ భయపడింది.

"ఏమిటమ్మా! కారు తగలటమేవిటి? దెబ్బలు మించి పడ్డమేవిటి?" కొత్తవ్యక్తి ఆమె తడబాటుని హెచ్చరించి ఆనందు వంక చూస్తూ "ఏంరా! ఎలా వుంద"ని అడిగాడు.

"పర్వాలేదన్నాయ్! అరుంధతిగారే స్వయంగా అన్నీ చూస్తున్నారు"

ఈ దఫా అరుంధతి భయపడ్డం మాని, ఆశ్చర్య పడ్డం మొదలెట్టింది. వీరు ఆనందు అన్నయ్యన్న మాట. బాగానేవుంది......

"అరూ! వీడు కృష్ణ అని నా క్లాసుమేటు. ఆనందు అన్నయ్యేనట. హఠాత్తుగా స్టేషనుదగ్గర కనిపించి ఇతని రూం అడ్రసు అడిగాడు. చూపించాను. వీడూ నేనూ చిన్నప్పుడు బలే అల్లరిగా తిరిగే వాళ్ళం. ఆరోజులు మళ్ళీ తిరిగి రావు. అవునూ ఏమోయ్ ఆనందూ! ఎప్పుడూ చెప్పేవుకాదె కృష్ణ మీ అన్నయ్యని. అవున్లే......నేన్నీకు తెలిచ్చావనాయ్ మరి. ఇన్నాళ్ళూ ఈ అద్దె గది ఖర్మానికి నేను చాలా విచారిస్తున్నా. ఇంకంత యిల్లు మేమూ వృథా! ఇకనుంచి అదేంకుదర్దు. వెంటనే రూం మార్చి మాయింటికొచ్చేయ్. అరుంధతికి తోడుగా వుంటావ్."

"ఏమంట్రావా అబ్బీ" అని కృష్ణను అడిగాడు.

"నేనేమంటాను. వనపిట్టవు. వడవడా వాగేశావ్. కాదంటె వస్తాదునని కలబడి కొట్టేస్తావు గూడాను. మావాడ్ని నువ్వుకాపోయినా మీ చెల్లెలైనా కనిపెట్టిందివ్వాళ్ళ. ఆమెకి మావాడితోపాటు నేనూ ఋణపడివున్నాను."

"సర్లే.....ముందు స్నానంచేద్దువుగాని రా. ఇప్పుడే వస్తాం అరూ...అంతవరకు ఆనందుబాబుని చూస్తుండు. అసలే మొహమాటం జాస్తినుకుంటాను. సరిసరి. రారా నువ్వు. వాళ్ళిద్దరూ వుండ గలర్లే. ఇప్పట్నుంచే వాళ్ళనలా వదిలెయ్యాలి" అని ఫొల్లున నవ్వుతూ కృష్ణను యింటికి తీసుకెళ్ళాడు అరుంధతి అన్నయ్య.

రెండు నిమిషాలు నిశ్శబ్దం.

"వర్షం కురిసి వెలిసింది!" ఆనందు నవ్వుతూ అన్నాడు. 'మీ అన్నయ్య చెప్పిందంతా విన్నారు కదూ! జాగ్రత్త సుమా! నన్నింక వదలిపెట్టకండి క్షణమైనా. ఇకనుంచి మీరే నాకు బాడీగార్డు జీతం బత్తెంలేని బాడీగార్డు" ★

శ్రీ బాలాంజనేయప్రశ్న

మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. 2 రూ॥ M. O. చేయండి. నెలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము. 10వ లైను, అరండల్ పేట, గుంటూరు-2.

RATNAM'S N-OIL

అంగనరములు బలహీనతి చెంది, చిన్నదనపో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కోవలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) సులక పేటబిల్డింగ్స్, అజంపూరాగార్డెన్ దగ్గర, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

యాలక్కాయ, లవంగము
తాంబూలములకు
యిప్పుడు అక్కరలేదు.
రూచి

సుగంధ ద్రవ్య సముదాయము
అన్ని కిరాణాకొట్లలో దొరకును.
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది.
నానాకాస్మటిక్సు, విజయవాడ-2.
VARIETY.S